



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 203 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 1 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 | వెల రూ. 6/-

# వర్షాలు, వరదలతో అప్రమత్తం





- తక్షణ సాయం కోసం జిల్లాకు 3కోట్లు విడుదల
- భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో 8 మంది మృతి
- అధికారులతో వరుస సమీక్షలు నిర్వహణ
- అప్రమత్తం చేసిన సిఎం చంద్రబాబు

**అక్షర విజేత, అమరావతి** తీవ్ర వర్షాలు, తుఫాన్ ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లను మెచ్చరించారు. తక్షణ సహాయక చర్యలకు జిల్లాకు రూ.3కోట్ల చొప్పున విడుదల చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ఉదయం నుంచి నిరంతరం సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకొని వర్షాల ప్రాంతాల్లో పరిస్థితులు, సహాయక చర్యలపై సమీక్షించారు. సీఎస్, డీజీపీ, మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతో సాయంత్రం మరోసారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 8 మంది మృతి చెందారని అధికారులు

2

## టూరిజం అభివృద్ధిపై
# సిఎం దృష్టి

- హుస్సేన్ సాగర్, నాగార్జున సాగర్‌లపై ఫోకస్
- సాగర్ వరకు ఫోర్‌లేన్ల రహదారి నిర్మాణం
సాగర్‌లో బిద్దిజమ్ థీమ్ పార్క్ అభివృద్ధి


2లో

# కెసిఆర్‌ను డెకాయిట్ అంటావా ?

- ఉత్తమ్ వ్యాఖ్యలపై మండిపడ్డ హరీష్ రావు


2

**అక్షర విజేత, హైదరాబాద్,**
మాజీ సీఎం కేసీఆర్‌ను డెకాయిట్ అని ఉత్తమ్ సంభోదించడం ఆయన దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని మాజీమంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన విమర్శలు గుప్పించారు. మంత్రి ఉత్తమ్‌కి హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. శనివారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బూతులు మాట్లాడటంలో, అన్ పార్లమెంటరీ భాషను ఉపయోగించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌కు తానేమి వెనుకబడలేనని నిరూపించాలనుకున్నావా

## కలుషిత ఆహారంతో
# పిల్లలకు అస్వస్థత

- రెండు నెలల్లో పది ఘటనలు: బొత్స విమర్శలు



**అక్షర విజేత, విశాఖపట్నం**
కలుషిత ఆహారం తిని, పిల్లలు, అస్వస్థతకు గురవుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. రెండు నెలల్లో పది ఘటనలు జరిగాయని గుర్తుచేశారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని చెప్పారు. సంబంధిత అధికారుల మీద చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం పిల్లల విషయంలో సరైన 2లో

## మహిళలపై నేరాల్లో
# సత్వర న్యాయం జరగాలి

- అదే వారి భద్రతకు భరోసా ఇస్తుంది
- ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సులో ప్రధాని మోడీ



**అక్షర విజేత,న్యూఢిల్లీ,**
మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర న్యాయం జరగాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నొక్కి చెప్పారు. సత్వర న్యాయం అనేది మహిళల భరోసాకు భద్రత ఇస్తుందని అన్నారు. ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా

2

# ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్

- గుడ్లవల్లేరు ఘటనను డైవర్ట్ చేస్తున్న ప్రభుత్వం
- అందుకే ముంబై నటి కేసు తెరపైకి
- మాజీ ఎంపి మార్గాని భరత్ విమర్శలు



**అక్షర విజేత, విజయవాడ** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఉదంతంలో ఏపీ ప్రభుత్వ తీరుపై మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శలు గుప్పించారు. ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని విమర్శించారు. గుడ్లవల్లేరు ఘటనను డైవర్ట్ చేసేందుకే ముంబై నటి కేసును తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. గుడ్లవల్లేరు కాలేజీలో 300 మంది ఆడపిల్లల విషయంలో కూటమి 2లో

# కాశ్మీర్ ఎన్నికలపై కాంగ్రెస్ నజర్

## - 4న ఎన్నికల ర్యాలీకి రాహుల్ నిర్ణయం

**అక్షర విజేత, శ్రీనగర్,**
కీలకమైన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాహుల్ గాంధీ సన్నద్ధమవు తున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 4వ తేదీన రెండు ఎన్నికల ర్యాలీల్లో రాహుల్ పాల్గొంటున్నారు. కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ పొత్తుతో ఈ ఎన్నికలకు వెళ్తున్నాయి. రెండు పార్టీల అభ్యర్థుల తరపున రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం సాగించనున్నట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గులాం అహ్మద్ మీర్ తెలిపారు. జమ్మూ, కశ్మీర్‌లోని ఎన్నికల ప్రచార సభల్లో సెప్టెంబర్ 4న రాహుల్ పాల్గొని, ప్రసంగిస్తారని చెప్పారు. సౌత్


2

## కెసిఆర్‌ను డెకాయిట్ అంటావా ?

ఉత్తమ్.. అని ప్రశ్నించారు. పేరేమో ఉత్తమ్ కుమార్.. మాట తీరేమో మూసీ ప్రవాహం అని హరీష్‌రావు విమర్శలు చేశారు. 'రేవంత్ నోటితో పాటూ ఉత్తమ్ నోరు కూడా ప్రక్షాళన చేయాల్సి ఉంది. జలయజ్ఞంలో ఈపీసీ కాంట్రాక్ట్ పద్ధతిని ప్రవేశపెట్టి ఇష్టమున్నట్లు ప్రాజెక్టుల అంచనా విలువలను పెంచేసి, ఏజెన్సీలకు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టి, నిబంధనలకు విరుద్ధంగా సర్వే, డిజైన్ అడ్వాన్స్?లను 0.5 శాతం నుంచి 3.5 శాతానికి పెంచి తెలంగాణను డెకాయిట్ చేసింది ఎవరు ? వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నదెవరు ? మీరు కాదా ఉత్తమ్? ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.17 వేల కోట్ల నుంచి తట్ట మట్టి ఎత్తకుండానే రూ.40 వేల కోట్లకు పెంచుకున్న సంగతిని మరచిపోయావా ఉత్తమ్..? ఇగో మీ కాంగ్రెస్ డెకాయి?ట్ గురించి ఇప్పటికే ఎన్నోసారు చెప్పి ఉన్నా. మళ్లీ గుర్తు చేస్తున్నాను' అని హరీష్?రావు తెలిపారు. 'తుమ్మిడిహట్టి బ్యారేజి నిర్మాణానికి మహారాష్ట్రతో ఎలాంటి ఒప్పందం చేసుకోకుండానే ప్రాజెక్టు పనులని 7 లింకులు, 28 ప్యాకేజీలుగా విభజించి టెండర్లు ఖరారు చేసి తలను వదిలేసి తోక దాకా ఏక కాలంలో పనులని ప్రారంభించి అడ్వాన్స్?లు దండుకున్నది మీరు కాదా? 2010లో కేంద్ర ప్రభుత్వానికి డీపీఆర్‌ని రూ.40,300 కోట్లకు సవరించి పంపింది నువ్వు మంత్రిగా ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాదా' అని హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

### కలుషిత ఆహారంతో
## పిల్లలకు అస్వస్థత

ప్రాధాన్యత కల్పించడం లేదని మండిపడ్డారు. ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినులు సీసీ కెమెరాలు పెట్టారని, ఆరోపిస్తుంటే దీనిపైన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తప్పు చేస్తే ఎవరినైనా శిక్షించాలి.. పార్టీలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ఇంగ్లీష్ మీడియం ప్రాధాన్యం ఇచ్చామని.. తెలుగు మీడియం తీసివేయలేదని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అమ్మఒడి పైసలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో నాడు - నేడులో అనేక పనులు చేపట్టామని తెలిపారు. మిగిలిన పనులు కూడా ఈ ప్రభుత్వం చేయాలని కోరారు. ÷ుద్య మీద ఖర్చుపెట్టి ప్రతి పైసా కూడా రేపు భవిష్యత్తు కోసమేనని చెప్పారు. ఫార్మా క్షతగాత్రులకు, పార్టీ తరపున, ప్రకటించిన పరిహారం రెండు రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల అస్వస్థతపై కఠినమైన చర్యలు తీసుకొని, ఒక ఎస్ఓపీని అమలు చేయాలని ప్రభుత్వానికి లేఖ రాస్తామని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

## ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్

ప్రభుత్వానికి శ్రద్ధ లేదని.. కానీ ముంబై నటి విషయంలో మాత్రం అత్యంత శ్రద్ధ పెట్టారని విమర్శించారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్‌లో స్పై కెమెరాలు పెట్టి అమ్మాయిల వీడియోలు తీస్తున్నారని మార్గాని భరత్ అన్నారు. దీనిపై అమ్మాయిలు బయటకొచ్చి గొంతెత్తి మాట్లాడుతున్నారని తెలిపారు. ఆ కాలేజీలో గత రెండేళ్లుగా ఇది జరుగుతూనే ఉందని చెప్పారు. అయినప్పటికీ దీనిపై కాలేజీ యాజమాన్యం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఈ ఘటనను కప్పిపుచ్చే కార్యక్రమాలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. నాలుగైదు రోజులుగా ఈ ఉదంతాన్ని క్లియర్‌అప్ చేసే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. దీన్ని డైవర్ట్ చేసేందుకే ముంబై నుంచి పేటీఎం నటిని తీసుకొచ్చారని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. 300 మంది అమ్మాయిల సమస్యను పక్కనబెట్టి.. కాదంబరి గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసలు ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరుగుతుందని ప్రశ్నించారు. కాగా, కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ వద్ద మళ్లీ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శనివారం ఉదయం పలువురు విద్యార్థులు కాలేజీలోకి వెళ్లేందుకు యత్నించారు. కానీ వారిని పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదని విద్యార్థులను కళాశాలలోకి వెళ్లేందుకు నిరాకరించారు. దీంతో పోలీసులు, విద్యార్థి సంఘాల మధ్య వాగ్వాదం నెలకొంది. ఈ క్రమంలో పలువురు విద్యార్థులను పోలీసులను అదుపులోకి తీసుకున్నారు.


## కాశ్మీర్ ఎన్నికలపై కాంగ్రెస్ నజర్



కశ్మీర్ జిల్లాలోని దూరు నియోజకవర్గం నుంచి మీర్ పోటీ చేస్తున్నారు. దూరు స్టేడియంలో జరిగే ఎన్నికల ర్యాలీతో పాటు జమ్ములోని సాంగల్దాన్‌లో జరిగే ర్యాలీలో రాహుల్ పాల్గొంటారని మీర్ చెప్పారు. రాహుల్ తమ ఆహ్వానాన్ని మన్నించి వస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. మొదట విడత ఎన్నికల్లో ఎన్నికల్లో భాగంగా రాహుల్ పర్యటన ఉంటుందని, తక్కిన రెండు ఫేజ్‌లలోనూ రాహుల్ జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తారని చెప్పారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా సహా 40 మంది స్టార్ క్యాంపయినర్లు ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటారని తెలిపారు. ఖీజీరబీ ఉజీనిటరతి జా లతిబతిబి రాహుల్ గాంధీ మూడ్రోజుల అమెరికా పర్యటనజమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సెప్టెంబర్ 18న జరుగనుండగా కాంగ్రెస్ 9 మంది అభ్యర్థుల జాబితాను ఆగస్టు 27న విడుదల చేసింది. పొత్తులో భాగంగా 90 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ 32 స్థానాల్లో, నేషనల్ కాన్ఫరెన్స్ 51 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. 5 స్థానాల్లో ఫ్రెండ్లీ కాంటెస్ట్ ఉంటుంది. సీపీఎం, పాంథర్స్ పార్టీ చెరో స్థానంలో పోటీ చేస్తున్నాయి. కాగా, జమ్మూకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ పొత్తుకు సమాజ్‌వాదీ పార్టీ మద్దతు ప్రకటించింది. తమ పార్టీ కూడా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని, రెండవ విడతలో కానీ, మూడో విడతలో కానీ తమ అభ్యర్థులు నామినేషన్ వేయవచ్చని ఆ పార్టీ జమ్మూకశ్మీర్ అధ్యక్షుడు జైలాల్ వర్మ తెలిపారు. సెప్టెంబర్ 25న రెండో విడత, అక్టోబర్ 1న మూడో విడత పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 4న ఫలితాలు వెలువడతాయి.

# వర్షాలు ,వరదలతో అప్రమత్తం





సీఎంకు వివరించారు. బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. ఆదివారం కూడా వర్షాలు ఉంటాయన్న సమాచారం నేపథ్యంలో ప్రతి ప్రభుత్వ విభాగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. శ్రీకాకుళం-విశాఖపట్నం మధ్య ఇవాళ రాత్రికి తుపాను తీరం దాటే అవకాశముందని అధికారులకు సీఎంకు వివరించారు. ఉత్తరాంధ్రలోని 3 జిల్లాల్లో తీరం వెంట ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. 3 జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తతో ఉండాలన్నారు. తుపాను తీరం దాటే సమయంలో 55 నుంచి 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. తీరం దాటే సమయంలో గాలుల వేగంపై స్పష్టమైన అంచనాలతో సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇప్పుడు తుపాను ఎంత వేగంతో ప్రయాణిస్తుంది..ఎటువైపు వెళుతోంది అనే విషయాన్ని విశ్లేషించి అందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నష్టం జరిగిన తరువాత స్పందించడం కాదు..

నష్టం తగ్గించేలా అధికారుల పనితీరు ఉండాలని స్పష్టంచేశారు. హుద్ హుద్ తుఫాను సమయంలో అనుసరించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేడు పాటించాలని అధికారులకు సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులు, ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. వర్షాలు తగ్గేవరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొన్ని చోట్ల 10 నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైందని, ఆదివారం కూడా వర్షాలు పడతాయని తెలుస్తోంది. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సీఎం ప్రజలకు సూచించారు. బుడమేరులో నీటి ఉధృతి అధికంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర, అధికారులు సీఎంకు వివరించారు. విజయవాడ నగరంలో రోడ్లపై నిలిచిన నీటిని బయటకు పంపేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు తెలిపారు.

# టూరిజం అభివృద్ధిపై సిఎం దృష్టి

**అక్షర విజేత, హైదరాబాద్,**

టూరిజం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. హైదరాబాద్ సహా నాగార్జునసాగర్‌ను అన్ని హంగులతో పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బుద్ధవనంలో అంతర్జాతీయ బుద్ధ మ్యూజియం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే హైదరాబాద్ - నాగార్జునసాగర్ ఫోర్ లైన్ రహదారికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

హుస్సేన్ సాగర్ చుట్టూరా స్కై వాక్ వే.. వరల్డ్ క్లాస్ టూరిజం హబ్?ని నిర్మించడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ స్థాయి బుద్ధ మ్యూజియంను ఏర్పాటు చేయను న్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాగార్జున సాగర్ టూరిజంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు . ఇందులో భాగంగా హైదరాబాద్-నాగార్జున సాగర్ మధ్య ఫోర్ లేన్ రోడ్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే హుస్సేన్ సాగర్ చుట్టూ చుట్టూ స్కై వాక్ వే నిర్మించాలని నిర్ణయించారు. ట్యాంక్‌బండ్, తెలంగాణ అమరుల జ్యోతి, నెక్లెస్ రోడ్డు, సంజీవయ్య పార్కు వరకు వలయాకారంలో స్కై వాక్ వే డిజైన్ చేయాలని అధికారులకు సీఎం సూచించారు. అనుభవమున్న కన్‌స్టలెన్సీలు,నిపుణులతో అంతర్జాతీయస్థాయి నమూన డిజైన్లు తయారు చేయించాలన్నారు. పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా ఫుడ్? కోర్టులు, వివిధ స్టాళ్ల ను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని సిటీ లో సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న బౌద్ధారామాలు, పర్యాటక స్థలాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నారు. చారిత్రకంగా పేరొందిన ఫణిగిరి, నేలకొండపల్లి, నాగార్జునసాగర్ బౌద్ధ క్షేత్రాలతో పాటు హుస్సేన్ సాగర్‌లో ఉన్న బుద్ధ విగ్రహాన్ని ఒకే టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. దేశ విదేశాల్లోని టూరిస్టులను ఆకర్షించేందుకు ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వదేశీ దర్శన్ 2.0 స్కీమ్‌లో భాగంగా బుద్ధవనం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్ ను పంపించింది. రూ.25 కోట్ల అంచనాలతో బుద్ధవనంలో బుద్ధిస్ట్ డిజిటల్ మ్యూజియం అండ్ ఎగ్జిబిషన్, డిజిటల్ ఆర్కివ్స్ ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించింది. టితో పాటు తాజాగా ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం ను ఈ ప్రణాళిక లో భాగం చేయనుంది. నాగార్జున సాగర్ డ్యామ్ అందాలతో పాటు పరిసరాల్లోని బుద్ధవనాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా అభివృద్ధి చేస్తారు. నాగార్జున సాగర్ సందర్శనకు వెళ్లే పర్యాటకులు బ్యాక్ వాటర్ వరకు బోట్ లో విహరించే ఏర్పాట్లు పునరుద్ధరించాలని నిర్ణయించారు. దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆకర్షించేందుకు అనువైన టూరిజం ప్యాకేజీలు రూపొందించనున్నారు. గోల్కొండ చుట్టూ ఉన్న రోడ్లన్నీ ఇరుకుగా అయ్యాయని, వాటిని విశాలంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆక్రమణలుంటే తొలగించాలని, అక్కడున్న ఇండ్ల వాసులు, దుకాణదారులు నిరాశ్రయులు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారికి మరో చోట పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### మహిళలపై నేరాల్లో
# సత్వర న్యాయం జరగాలి





మోదీ మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థను రాజ్యాంగ పరిరక్షకులుగా పరిగణిస్తున్నారని, సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు బాధ్యతగా వ్యవహరిస్తు న్నాయని అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు, పిల్లల భద్రతపై సమాజంలో తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. దేశంలో మహిళల భద్రత కోసం అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. 2019 లో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసిందని మోదీ అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయంలో జిల్లా మానిటరింగ్ కమిటీల పాత్ర చాలా కీలకమని మోదీ పేర్కొన్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీల్లో డిస్ట్రిక్ట్ జడ్జ్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఉంటారన్నారు. న్యాయ వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య సమన్వయం చేయడంలో జిల్లా కమిటీల పాత్ర చెప్పుకోదగినదని అన్నారు. జిల్లా కమిటీలు చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా అత్యాచార ఘటనల్లో వీలైనంత త్వరగా న్యాయం జరగాలన్నారు. సుప్రీంకోర్టు 75 ఏళ్ల ప్రయాణంతో పాటు భారత ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థ పై ప్రతి ఒక్కరికీ నమ్మకం ఉందన్నారు. సుప్రీంకోర్టుపై కానీ న్యాయవ్యవస్థపై కానీ ఎవరూ ఎప్పుడూ అవిశ్వాసంగా మాట్లాడ లేదన్నారు. మన దేశంలో న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలుస్తుందని మోదీ అన్నారు. మ్జంగ్గ÷న్సీ విధించడాన్ని 'చీకటి' కాలంగా అభివర్ణించిన ప్రధాని, ప్రాథమిక హక్కులను కాపాడటంలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలపై, జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా న్యాయవ్యవస్థ జాతీయ సమగ్రతను కాపాడిందని కొనియాడారు. గత పదేళ్లలో కోర్టుల మోడరనైజేషన్ కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ రెండు రోజుల న్యాయ సదస్సులో చాలా కీలకమైనటువంటి చర్చ జరగనుందని మోదీ అన్నారు. 140 కోట్ల దేశ ప్రజల సంకల్పం ఒకటేనని.. అదే వికసిత్ భారత్ అని అన్నారు. భారత న్యాయ వ్యవస్థకు జిల్లా కోర్టులు చాలా కీలకమని పేర్కొన్నారు. జిల్లా కోర్టుల్లో నాలుగున్నర కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మోదీ తెలిపారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**అక్షర విజేత, కొవ్వూరు**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం.కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీను నెరవేర్చను ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ఇటు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ చూసుకుంటూ సుపరిపాలన అందిస్తున్న ఘనత ఎన్డీఏ కూటమికి దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు

# హనుమాన్ చాలీసా పారాయణంలో విశేషంగా పాల్గొన్న భక్తులు





**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద శనివారం హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం ఉదయం వైభవో పేతంగా ప్రారంభమైంది.గ్రామానికి చెందిన బొల్లిన వెంకటరమణ రత్నావళి దంపతులు కార్యక్రమ నిర్వహణగావించారు గ్రామంలోని భక్తులు విశేషంగా వచ్చి పరాయణంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా వెంకటరమణ రత్నావళి దంపతులు శ్రీ ఆనందసాయి పంచాయతన క్షేత్రం సాయిబాబా గుడి వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గద్దె మునేశ్వరరావు, గద్దె రాజేంద్రప్రసాద్, బొల్లిన వెంకటేశ్వరరావు, బళ్ల సూర్యచక్రం, పెన్మత్స సుబ్బరాజు, బొల్లిన విజయభాస్కర్, గద్దె శ్రీనివాసరావు, పత్తిపాటి హరినాథ్, పుట్టా వీరవెంకయ్య, విస్సంశెట్టి హరిప్రసాద్. ఆలయ అర్చకులు గోవర్ధన సారథి తదితరులు పాల్గొన్నారు

# ఏఎంజి పాఠశాలకి రాష్ట్రస్థాయి క్రీడా ప్రతిభా పురస్కారం





**అక్షర విజేత చిలకలూరిపేట** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 2023-24 విద్యా సంవత్సరంలో పాఠశాల క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచి న ఏఎంజి విద్యార్థులకు క్రీడా ప్రతిభా పురస్కారాలు దక్కాయి. 963 పాయింట్లు సాధించిన ఏఎంజీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం,పల్నాడు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు . పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏఎంజీ పాఠశాలలో జరిగిన అభినందన సభకు ముఖ్య అతిథిగా ఏ ఎం జి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి పాల్గొని క్రీడాకారులను అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో వరుసగా మూడుసార్లు అవార్డును కైవసం చేసుకోవడం ఎంతో ఆనందించదగ్గ విషయం అని కొనియాడడం జరిగింది. రాష్ట్రస్థాయిలో స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డు కైవసం చేసుకున్నందుకు గాను పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంగం అధ్యక్షులు ఖాదర్ మస్తాన్ చిలకలూరిపేట వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రెసిడెంట్ కాసిం బుడే కార్యదర్శి పిలిఫ్ రాజుగారు సంఘ సభ్యులు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వేణు, ఇస్మాయిల్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, అమీర్ సి వి ఎస్ రాజు, గురునాథ్ డైరెక్టర్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే కృపాదానం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు క్రీడాకారులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు రాజు మరియు రాజేష్ ను అభినందించడం జరిగింది.

# జగన్ పాలనతో జాతీయ స్థాయిలో దిగజారిన రాష్ట్ర పరువు

# ముంబాయినటిపై వేదింపులపై వైసీపీ నేతలు సమాధానం చెప్పాలి

## - జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**అక్షర విజేత చిలకలూరిపేట**

అరాచకాలు, అవినీతి, అక్రమాలతో సాగిన జగన్ పాలనతో రాష్ట్ర పరువు జాతీయ స్థాయిలో దిగజారిపోయిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ అప్పటి సీఎం జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సలహాదారుడి పర్యవేక్షణలో సాక్షాత్తూ ఐపీఎస్ అధికారులే తనను అక్రమంగా, అనైతికంగా చిత్రహింసలకు గురిచేశారని బాధితురాలు ముంబై నటి కాదంబరి జెత్వానీ ఆరోపిస్తోందన్నారు. నాటి ప్రభుత్వంలోని పెద్దలు, అధికారులు కలసి తన సొంత మనుషులను కాపాడుకోవడం కోసం ఓ మహిళను బలి చేశారని మండి పడ్డారు. మహిళలకు జరిగిన అన్యాయాన్ని బాధ్యత గల మీడియా ప్రజల్లోకి తీసుకెళితే ఎల్లో రాతలంటూ గగ్గోలు పెడుతున్నారని పేర్కొన్నారు. ముంబాయినటిపై వేదింపులపై వైసీపీ నేతలు సమాధానం చెప్పాలి

పోలీస్ వ్యవస్థ గౌరవానికే మచ్చ తెచ్చే విధంగా ఉన్న ఆరోపణల్లో వాస్తవాలు నిర్ధారణ అయితే బాధ్యులు ఏస్థాయి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని బాలాజి కోరారు. . మిత్రుడు సజ్జన్ జిందాల్‌కు సహాయ పడేందుకు నాటి జగన్ సర్కారు ఆడించిన డ్రామాలో అసలు విషయం బట్టబయలైందని, . ఎక్కడో ముంబైలో వైద్యురాలు, సినిమాల్లో నటించే జత్వానీ ఎన్టీఆర్ జిల్లాఇబ్రహీంపట్నం సమీపంలో వైసీపీ నేత కు భూముల్ని దౌర్జన్యంగా తన పేరిట రాయించుకున్నారని అల్లిన కథ పూర్తి కట్టుకథగా తేల్చారన్నారు. . నాడు వైసీపీ పెద్దలు వేసిన స్కెచ్‌ను నిజమని నిరూపించేందుకు పోలీసుఅధికారులు అత్యుత్సాహం చూపారని, ఎస్పీ స్థాయి అధికారి ముంబై వెళ్లి ఓ మహిళపై ప్రతాపం చూపారని తెలిందన్నారు. సజ్జన్ జిందాల్‌ను రేప్ కేసు నుంచి రక్షించడం కోసం జత్వానీ కుటుంబాన్ని వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం మహిళతో వ్యవహరించాల్సిన తీరు ఇదేనా అనే ప్రశ్నకు నాటి వైసీపీ ప్రభుత్వంలోని పెద్దలు సమాధానంచెప్పాలని బాలాజి డిమాండ్ చేశారు.

# జోరు వర్షంలో పింఛన్ల పంపిణీ

**అక్షర విజేత, దేవరపల్లి తూర్పుగోదావరి**

జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో అన్ని గ్రామంలో తెల్లవారు జామున నాలుగుగంటల నుంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయా శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది కూటమి సభ్యులు ఓపక్క జోరు వర్షంలో కూడా పెన్షన్ పంపిణీని కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తున్న నియోజకవర్గంలో దంచి కొడుతున్న భారీ వర్షం





## నియోజకవర్గంలో దంచి కొడుతున్న భారీ వర్షం

# జనజీవనం అస్తవ్యస్తం





**అక్షర విజేత, దేవర పల్లి తూర్పుగోదావరి**

జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లో శనివారం తెల్లవారుజాము నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా తయారయింది. అల్పపీడన ప్రభావంతో దంచి కొడుతున్న భారీ వర్షం.పొంగి పొర్లుతున్న డ్రెయిన్లు. ఈ భారీ వర్షంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఒకపక్క జ్వరాలతో బాధపడుతున్న ప్రజలు. ఈ భారీ వర్షంతో ఆందోళన చెందుతున్న ప్రజలు.

# ప్రయాణీకులకు తృటిలో తప్పిన ప్రమాదం

**అక్షర విజేత, దేవరపల్లి తూర్పుగోదావరి**

జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం గండిచెరువు వద్ద ఉదయం ఏలూరు నుండి రాజమహేంద్రవరంవెళ్తున్న ఆర్టీసీ బస్సు ఫ్యాన్ బెల్ట్ అకస్మాత్తుగా తెగిపోవడంతో వెంటనే స్టీరింగ్ లాక్ అవడంవల్ల బస్ రోడ్ పై అక్కడికక్కడే నిలిచిపోయి ప్రమాదం తప్పింది




# కొవ్వూరు మండలంలో పెన్షన్లు పంపిణీలో

## పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, కొవ్వూరు**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. శనివారం కొవ్వూరు టౌన్ ఇందిరమ్మ కాలనీలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బయరాయ చౌదరి. కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ టీవీ రామారావు. మరియు తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు.



## పింఛన్లపై దుష్ప్రచారం చేసినవాళ్లు తలలు ఎక్కడ పెట్టుకుంటారు?: ప్రత్తిపాటి

### లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి



**అక్షర విజేత చిలకలూరిపేట**
కూటమి గెలిస్తే సంక్షేమం ఆగిపోతుంది, పెన్షన్లు రావంటూ తప్పుడు ప్రచారం చేసిన బ్లూ బ్యాచ్ వాళ్ళంతా ఇప్పుడు తలలు ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అన్నమాట ప్రకారమే జులై-1 నుంచి రూ.4వేల పింఛను ఠంఛనుగా అందిస్తున్న ప్రభుత్వంపై ఇకనైనా నిందలు మానుకుని క్షమాపణలు చెబుతారా అని నిలదీశారాయన. సెప్టెంబర్-1 ఆదివారం కావడంతో ఆగస్టు 31నే పింఛను అందించమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించడం, ఆ మేరకు సచివాలయ సిబ్బందితోనే స్వల్పవ్యవధిలో నే పింఛన్ల పంపిణీ పూర్తి చేయడం తమ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శమన్నారాయన. చిలకలూరిపేట 34, 35వ వార్డులతోపాటు గంగన్నపాలెం, గోవిందపురంలో పలువురు లబ్ధిదారు లకు శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పంపిణీ చేశారు. ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షం కురుస్తున్నా లబ్ధిదారులకు పింఛను నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రాష్ట్ర చరిత్రలో ఒకటో తేదీకి ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం ఇదే తొలిసారి అని తెలిపారు. ఈ సందర్భంగానే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 65.18 లక్షలమందికి ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జులై 1న రూ.7 వేల చొప్పున ఇచ్చామని, ఇప్పుడు రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.15 వేల చొప్పున లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రూ.3 వేల పింఛన్ ఇచ్చామని, ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో జగన్‌పెంచింది కేవలం రూ.వెయ్యినని ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు ప్రత్తిపాటి. పేదలకు ఆర్థికఅండగా ఈ పింఛన్ల సొమ్ము ఎంతగానో దోహదపడుతుందని, ప్రతిఇంటిలో ఇప్పుడు అవసరాలకు డబ్బులు ఉంటున్నాయన్నారు. అర్హత ఉన్న లబ్ధిదారులకు నెలనెలా డబ్బులు వస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. అలానే అర్హత ఉండి పింఛన్ రానివారికి, అర్హత ఉండి కార్డు లేనివారికి త్వరలో సీఎం చంద్రబాబు ప్రకటించే అవకాశం ఉందన్నారు. అర్హత కలిగి పింఛన్లు రానివారితో పాటు గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన వారు ఉంటే వీలైనంత త్వరలోనే ప్రకటన వస్తుందన్నారు. సీఎం చంద్రబాబు ఏరోజు ప్రకటిస్తే ఆరోజు అర్హత ఉన్నవారితో పాటు మంచాన పడినవారికి కూడా పింఛన్లు మంజూరు చేస్తామన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

**అక్షర విజేత, నల్లజర్ల**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం ప్రకాశరావు పాలెం గ్రామం లో ఎన్టీఆర్. భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న గోపాల పురం నియోజకవర్గ శాసన సభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వం దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ లా చూసుకుంటూ పరిపాలన చేస్తున్నారని. అన్నారు. ఈ కార్యక్రమంలో. ఎన్డీఏ కూటమి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీ వీరమంగమ్మ మండపం వద్ద భక్తులకు..

### అన్నదానం నిర్వహించిన ఆవని విజయ్ కుమార్ రాజు..



# యన్ టి ఆర్ పింఛనులు పంపిణి.....

### - యనమల దివ్య

కాకినాడ జిల్లా,కోటనందూరు మండలాల ప్రజలు.ఓవైపు జోరుగా జడివాన కురుస్తున్నా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు అందించేందుకు వెనకాడని ఎమ్మెల్యే యనమల దివ్య అవ్వా,తాతలకు పింఛన్లను పంపిణి చేసిన తీరు ప్రసంసలందుకుంటున్నాయి.చంద్రబాబు ప్రభుత్వం ఓరోజు ముందే పెన్షన్లు ఇచ్చే ఏర్పాట్లు చేస్తే ఎమ్మెల్యే యనమల దివ్య జడివాన లను లెక్క చేయకుండా డి.పోలవరం, కోటనందూరు గ్రామాలకు వెళ్ళి యనమల రాజేష్ మాజీ ఎంపిపి అంకం రెడ్డి నానబ్బాయి, సర్పంచ్ పలకా సోమేశ్వరరావులతో కలిసి పెన్షన్లను పంపిణి చేసారు. మండల టిడిపి అధ్యక్షుడు గాడి రాజబాబు అధ్యక్షతన కోటనందూరు లో జరిగిన కార్యక్రమంలో పెంటకోట భాస్కర సత్యనారాయణ,లోవ ఛైర్మెన్ గొర్లె అచ్చయ్య నాయుడు, మాజీ ఎంపీపి దంతులూరి చిరంజీవి రాజు, అంకారెడ్డి రమేష్,పోతల సూరిబాబు,వెలగా వెంకట కృష్ణారావు,బోడపాటి సత్యనారాయణ,అంకారెడ్డి రాజశేషు,ఎర్రా చిన సత్యనారాయణ,ఎల్,ఎస్, అంకారెడ్డి వెంకటేష్,బంటుపల్లి వెంకటేశ్వరరావు,సామినీడి కృష్ణార్జున్,వాసం నాగేశ్వరరావు, రుత్తల శ్రీనివాస్,గంటా అమ్మాజీ ,మేడపురెడ్డి జోగి బాబు తదితరులు పాల్గొన్నారు.తుని ఇసుకలపేట్ల కమీషనర్ వెంకట్రావు అధ్యక్షత జరిగిన పెన్షన్ల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యనమల దివ్య హాజరైయ్యారు.మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, యనమల



రాజేష్,లతో కలిసి ఇసుకలపేట్లో యనమల దివ్య పెన్షన్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మాజీ ఛైర్మన్లు ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, కూటమి నేతలు మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ, నార్ల రత్నాజీ, దంతులూరి శ్రీనివాసరాజు, పరవాడ తాతబాబు, రామచంద్రరాజు, తదితరులు పాల్గొన్నారు

## నాలుగో శనివారంతో గెవితిమ్మరాయ స్వామి... ఆలయంలో ముగిసిన శ్రావణ మాసం పూజలు... హాజరైన వేలాది మంది భక్తులు, కళాకారులు..

**మదనపల్లి . రామసముద్రం అక్షర విజేతఆగష్టు 31**
రామసముద్రం మండలంలోని దిన్నిపల్లె సమీపంలో వెలసిన గెవితిమ్మరాయ స్వామి వారి ఆలయంలో నాలుగో శనివారంతో శ్రావణ మాసం పూజలు ముగిసాయి.ఈ సందర్భంగా నాల్గవ శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ గాయని డాక్టర్ శోభరాజు, సీఐ వి. శ్రీధర్ రాజు, పాత్రికేయులు వి. వేణుగోపాల్ రాజు, వి. విశ్వనాథరాజు పూర్వీకరాలు శ్రీ వీరమంగమ్మ ఆలయ మండపం వద్ద కర్ణాటక రాష్ట్రం ఆవని మాజీ ఛైర్మన్ విజయ్ కుమార్ రాజు ఆధ్వర్యంలో భక్తులకు భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఈ అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, వల్లాల వంశస్థులు పాల్గొన్నారు.స్వామి దర్శనానికి ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్,ఆలయ కమిటీ ఛైర్మన్ రఘుపతి రెడ్డి, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లులో భక్తులతో నిండిపోయాయి. దీంతో అధికసంఖ్యలో భక్తులు గుడి బయట గంటల తరబడి నిలబడి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.భక్తులు స్వామి వారిని దర్శించుకొని తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు .ఆవణి మాజీ ఛైర్మన్ విజయకు మార్ రాజు, విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసం సందర్భంగా గెవి తిమ్మరాయ మోరు వద్ద నాలుగు శనివారాలపాటు విశేషంగా పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇదే ఆలయం సమీపంలోని వీరమంగమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించడం అనేక సంవత్సరాలుగా కొనసాగుతుందని చెప్పారు. ఇంతటి పవిత్రమైన ప్రదేశంలో భక్తులకు తాము అన్నదానం చేయడం సంతోషాన్నిస్తుందని తెలిపారు. ఆలయం ముందు కళాకారులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అలాగే తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆర్టీసీ కండక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటరత్నమ్మ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## భారతీయ సాంస్కృతి సంప్రదాయాలు పాటించాలి....

**అక్షర విజేత కోటనందూరు.**
ధర్మాన్ని ఆచరించడమంటే తాను జన్మించిన మాతృ దేశాన్ని గౌరవించడమేనని సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర ధర్మ ప్రచారక్ ముద్దు సాయి రామ్ అన్నారు.
కాకినాడ జిల్లా,తుని కొత్తపేట శ్రీ సత్యసాయి సేవా సమితి భవనంలో జరిగిన సమరసత సేవా ఫౌండేషన్ కాకినాడ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన అధికార ప్రతినిధిగా పాల్లోని మాట్లాడారు. మాతృ భాషతో పాటు, మాతృ దేశంలో ఉన్న సంస్కృతి సంప్రదాయాలను ఆచరించినప్పుడే మాతృ దేశాన్ని గౌరవించినట్లని తెలిపారు. విదేశీ సంస్కృతి విడనాడి భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని కోరారు.ప్రతి దేవాలయం ఆధారంగా భక్త జట్టు నిర్మాణం ఏర్పాటు చేసి వాటి ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలును ప్రోత్సాహించాలని కార్యకర్తలుకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సహ కన్వీనర్ కంబాల నారాయణ రావు, జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు, మహిళా విభాగం ప్రముఖ్ అదట్రా వరహాలు, జిల్లా మహిళా కన్వీనర్ గంధం వెంకట లక్ష్మీ, సహ కన్వీనర్ వాసం శెట్టి సూర్యవతి, తుని ఖండ ధర్మ ప్రచారక్ పంపన బోయిన వరహాలు, వివిధ ఖండ ధర్మ ప్రచారకులు బి.పేర్రాజు, పడాల రాంబాబు, కట్టా బంగార్రాజు,టీ.రాంబాబు,ఎ.శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.





## పాయకరావుపేటలో పెన్షన్లు పంపిణీ చేసిన హెూంమంత్రి వంగలపూడి అనిత

**అక్షరవిజేత,పాయకరావుపేట.** హెూంమంత్రి వంగలపూడి అనిత శనివారం పాయకరావుపేటలో పర్యటించారు. పట్టణంలోని బృందావనం కోలనీలో లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా హెూం మంత్రి అనిత స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాలను అమలుచేస్తూనే రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని అన్నారు. సెప్టెంబరు నెల ఒకటవ తారీఖు ఆదివారం సెలవు దినం కావడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో ఒకరోజు ముందుగానే పేదలకు సామాజిక పెన్షన్లు అందజేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేశారని అనిత పేర్కొన్నారు. ఈ సంధర్భంగా బృందావనం కోలనీలో దుర్గాలమ్మ చెట్టు వద్ద గల దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానికులు, వృద్ధులను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, తెలుగుదేశం పార్టీ నాయకులకు పెద్దిరెడ్డి శ్రీను, గొర్రెల రాజుబాబు, మజ్జూరి నారాయణరావు, యళ్ల వరహాలబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, మల్లపురెడ్డి కుమారి, పల్లా విలియం కెరీ, ఏడిద సురేష్, గంపల చిన్న రాజు,బోడపాటి శ్రీను, బిజెపి నాయకుడు వేముల





వెంకటరమణ, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అపస్మార్క స్థితిలో ఉన్న మహిళను ఆసుపత్రికి తరలించిన ఎస్సై.

**అక్షర విజేత కోటనందూరు.** కాకినాడ జిల్లా, కోటనందూరు ఎస్సై టి రామకృష్ణ ఒక మహిళ ప్రాణాలు కాపాడారు. డిపోలవరం, కోటనందూరు గ్రామాలలో తుని ఎమ్మెల్యే యనమల దివ్య అధికారిక కార్యక్రమాలకు హాజరవుతుండగా బందోబస్తు నిమిత్తము వెళ్లి న ఎస్సై రామకృష్ణ డి పోలవరం సమీపంలో ఒక మహిళ బైక్ పై నుండి జారి పడిపోవడంతో అపస్మార్క స్థితిలోనికి వెళ్ళగా ఎస్సై సకాలంలో స్పందించి ఆటోలో తుని ఏరియా ఆసుపత్రి కి తరలించారు. సకాలంలో స్పందించిన ఎస్సై ను పలువురు అభినందించారు.



# శ్రీ గెవితిమ్మరాయ స్వామి ఆలయంలో ముగిసిన శ్రావణ మాసం పూజలు

**రామసముద్రం అక్షర విజేత ఆగస్ట్ 31**

మండలంలోని దిన్నిపల్లె సమీపంలో వెలసిన మహావిష్ణువు అవతార గెవితిమ్మరాయ స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం పూజలు శనివారం తో ముగిసాయి. ఈ సందర్భంగా నాల్గవ శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసిపో పోయింది. స్వామి దర్శనానికి ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్ ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో భక్తులతో నిండిపోయాయి. దీనితో అధికసంఖ్యలో భక్తులు గుడి బయట గంటల తరబడి నిలబడి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఆవని విజయ్ కుమార్ రాజు మండల టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడు చేతులు మీదుగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆవణి మాజీ చైర్మన్ విజయకు మార్ రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసం 4వ వారం వీరమంగమ్మ కు ప్రత్యేక



పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహిస్తానన్నారు.

## ఘటన జరిగిన తీరుమారని జాము గుడా పాఠశాల కొనసాగుతున్న అధ్వాన్న మెనూ పాఠశాల ఎదుట తల్లిదండ్రులు ఆందోళన.

**అక్షర విజేత అరకులోయ**

అల్లూరి సీతారామరాజు జిల్లా డంబ్రి గూడ,మండలం జాముగుడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కలుషిత ఆహారం తిని 61 మంది విద్యార్థునులు అస్వస్థతకు గురి అయి అరకులోయ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జాముగుడ పాఠశాల తీరు మాత్రం మారలేదు. శుక్రవారం సాయంత్రం భోజనం చేసిన గంట తరువాత పాఠశాలలో విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురైన విషయం తెలిసిందే. వాస్తవానికి ప్రభుత్వ నూతన మెనూ ప్రకారం శుక్రవారం సాయంత్రం అన్నం, గుత్తి వంకాయ కూర, మజ్జిగ, ఫ్రూట్ పెట్టవలసి ఉంది. అయితే అందుకు విరుద్ధంగా కేవలం గుడ్డు కూర,రసం మాత్రమే పెట్టడం జరిగింది. మెనుకు విరుద్ధంగా కుళ్ళిన గుడ్లు పెట్టడం వల్లనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తల్లిదండ్రులతోపాటు ప్రతి ఒక్కరు అంటున్నారు. 61 మంది విద్యార్థినిలు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో ఇంకా చికిత్స పొందుతూ ఏ క్షణం ఏం జరుగుతుందో అనే భయాందోళనతో గడుపుతున్నప్పటికీ.. పాఠశాలలో ఉన్న మిగిలిన విద్యార్థినులకు శనివారం నాణ్యమైన మెనూ అమలు చేయడంలో ప్రధానోపాధ్యాయురాలు తోపాటు వార్డెన్ భాద్యతలు సుజాత అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని తల్లిదండ్రుల మండిపడుతున్నారు. శనివారం ప్రభుత్వ మేను ప్రకారం ఉదయం పాలు ఇడ్లీ వేరుశనగ పల్లీల పచ్చడి పెట్టవలసి ఉంది అయితే అందుకు భిన్నంగా నాణ్యతలేని ఉడికి ఉడకని పులిహార మాత్రమే పెట్టడం జరిగింది ఇక మధ్యాహ్నం అన్నం, పాలకూర పప్పు, క్యాబేజీ కూర, పెరుగు పెట్టవలసి ఉంది అయితే అందుకు విరుద్ధంగా అన్నం ఉ డికి ఉడకని వంకాయబఠాణి కూర పెట్టడం జరిగింది. తమ విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు ఇక్కడ అద్వాన మెనూ పరిస్థితి తెలుసుకొని మండిపడుతున్నారు అధ్వాన్నమెను అమలు చేస్తూ. విద్యార్థుల, ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న హెచ్ఎం తో పాటు వార్డెన్ బాధ్యతలు చేపడుతున్న సుజాతన ను సస్పెండ్ చేయాలని పాఠశాల ప్రధాన గేటు వద్ద తల్లిదండ్రులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సుజాతన సస్పెండ్ చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా పాఠశాలలో ఉన్న స్టోర్ రూమ్ అధికారులు పరిశీలించగా అక్కడ కేవలం బంగాళదుంపలు కొద్దిపాటి ఉల్లిపాయలు, ఐదు చిన్న ఆనపకాయలు ఉండటం చూసి ఆశ్చర్యపోయారు. 600 మంది విద్యార్థుల విద్యను అభ్యసించే పాఠశాల స్టోర్ రూమ్ లో అతి తక్కువ స్థాయిలో సరుకులు ఉండడం చూసి అధికారులు కూడా ముక్కున వేలేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం అతిపెద్ద వారపు సంత జరిగినప్పటికీ అక్కడ కూరగాయలు కొనడంలో హెచ్ఎం కం వార్డెన్ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తల్లిదండ్రులతో పాటు ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత విచారకర ఘటన జరిగిన పాఠశాల తీరు మారకపోవడం దురదృష్టకరమని తల్లిదండ్రులు అంటున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించే వరకు తాము పాఠశాల వదిలి వెళ్ళబోమని భారీగా పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు స్పష్టం చేస్తున్నారు. కాగా 500 మంది విద్యార్థినిలుకి పైగా







విద్యనభ్యసిస్తున్న పాఠశాలలో అపారిశుద్ధ్యం కూడా విలయతాండవం చేయడంపై తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్య రాణి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పందించి హెచ్ఎం తో పాటు వార్డెన్ బాధ్యతలు చేపడుతూ అత్యంత నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న సుజాతను సస్పెండ్ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే జామ్ గూడా పాఠశాల సిబ్బంది మొత్తాన్ని మార్చివేసి ప్రక్షాళన జరపాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆశ్రమ పాఠశాలల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**అక్షర విజేత అరకులోయ**

అరకులోయ అల్లూరి సీతారామరాజు జిల్లాలో మూడు ఐటిడిఏల పరిధిలో ఆశ్రమ పాఠశాలల పర్యవేక్షణకు పిఓల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. కలుషిత ఆహారం తిని అరకులోయ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జాముగుడ పాఠశాల విద్యార్థినులను పరామర్శించి పరిస్థితిని సమీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. భవిష్యత్తులో జాముగుడ పాఠశాలలో జరిగినటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకుగాను అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా ఆశ్రమ పాఠశాల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు చేస్తున్న మన్నారు. జాముగుడ పాఠశాలలో శుక్రవారం సాయంత్రం 6:30 కు విద్యార్థులు డిన్నర్ చేశారని గంట తర్వాత వాంతులు విరేచనాలు కావడంతో వెంటనే అస్వస్థతకు గురైన విద్యార్థినులను హుటాహుటిన అంబులెన్సులలో ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఈ ఘటన తెలిసిన వెంటనే జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో పాడేరు ప్రధాన ఆసుపత్రి నుండి ఆరుగురు వైద్యాధికారులను కూడా అరకులోయ ఏరియా ఆసుపత్రికి పంపించడం జరిగిందన్నారు. పాడేరు వైద్యాధికారులు, అరకులోయ ఏరియా ఆసుపత్రి డాక్టర్లు అస్వస్థతకు గురైన విద్యార్థినిలకు తక్షణ చికిత్స అందించారని కలెక్టర్ తెలియజేశారు. పాఠశాలలో విద్యమభ్యసిస్తున్న విద్యార్థినిలలో 61మంది అస్వస్థతకు గురయ్యారని వీరిలో 60 మంది ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని,ఒక విద్యార్థిని మాత్రం మలేరియా ఫీవర్ తో బాధపడుతుందని ఆయన తెలిపారు. డిన్నర్ చేసిన ఏడో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థునుల వరకు ఏ అనారోగ్య సమస్యలు రాలేదని, కింది తరగతి విద్యార్థినిలు మాత్రమే అస్వస్థతకు గురయ్యారని ఆయన చెప్పారు. కుళ్ళిన గుడ్లు తినడం వల్ల ఈ ఘటన జరిగిందని భావిస్తున్నామన్నారు. ఆహారంలో ఏమి కలిసిందో ఫుడ్ ఇన్స్పెక్టర్, డాక్టర్లు తెలుసుకుంటారని ఆయన అన్నారు. మూడు మండలాల ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసిన గుడ్లను వెంటనే వినియోగించకుండా ఆపివేయవలసిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వార్డెన్ లకు ఆదేశించడం జరిగిందన్నారు. కొత్త స్టాకు అన్ని పాఠశాలలకు చేరేలా చూస్తామన్నారు. జాముగుడ పాఠశాలకు వెళ్లి అక్కడ కిచెన్, వంట పాత్రలు కాయగూరలు ఇతర సరుకులు పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సరుకులన్నీ ఒకే చోట ఉండకుండా వేరువేరుగా ఉండేలా చర్యలు చేపడతామన్నారు. పాఠశాలలో శానిటేషన్ కూడా మెరుగుపరుస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాల హెచ్ఎం, వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టం అవుతోంది అని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు వార్డెన్ పై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల మధ్య సమస్యలు ఉన్నట్లు అర్థమవుతుంది అన్నారు. జాముగుడ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మొత్తం టీమ్ ని మార్చి వేస్తామని కలెక్టర్ స్పష్ట పరిచారు. ఇకపై అన్ని ఆశ్రమ పాఠశాలల్లో మెనూ పెట్టేముందు నాణ్యతను పరిశీలించి వాటి ఫోటోలు తీసి ప్రాజెక్ట్ అధికారి కార్యాలయానికి పంపేలా పాఠశాల నిర్వాహకులకు ఆదేశిస్తామన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ అమలయ్యేలా చూస్తామన్నారు. ఏటిడబ్ల్యూ ఓ,డీడీ కూడా ఎప్పటికప్పుడు ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి మెనూ పరిశీలిస్తూ ఉంటారని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా, ఆసుపత్రి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.




## జాముగుడ పాఠశాల విద్యార్థినిలను పరామర్శించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్.



**అక్షర విజేత అరకులోయ**

అరకులోయ అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం జాముగుడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురి అయిన విద్యార్థినులను శనివారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పరామర్శించారు. శుక్రవారం సాయంత్రం డిన్నర్ పూర్తి అయిన తర్వాత విద్యార్థునీల అంత అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో 61 మంది విద్యార్థినులు వాంతులు విరోచనాలతో బాధపడుతుండడంతో పాఠశాల నిర్వాహకులు అరకులోయ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ఘటనను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పాడేరు జిల్లా వైద్య కేంద్రం నుండి హుటాహుటిన డాక్టర్లను పంపించడమే కాకుండా అరకు ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులను కూడా అప్రమత్తం చేసి మెరుగైన చికిత్స అందేలా కృషి చేశారు. పరిస్థితిని సమీక్షించేందుకు నేరుగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అరకులోయ ఏరియా ఆసుపత్రికి చేరుకొని విద్యార్థినులు చికిత్స పొందుతున్న వార్డులను సందర్శించారు. ఒక్కో వార్డులో విద్యార్థులు చికిత్స పొందుతున్న ఒక్కో బెడ్ వద్దకు వెళ్లి విద్యార్థునీలను పరామర్శించి ధైర్యం చెప్పి ఏమి జరిగిందో విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఏం మెనూ పెట్టారు విద్యార్థుల నుంచి ఆరా తీశారు. చికిత్స పొందుతున్న 61 మందిని ఆయన పరామర్శించారు. అంతేకాకుండా మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి సూపరిడెంట్,ఇతర వైద్యాధికారులను సిబ్బందిని కోరారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ ఉండాలని ఇంకా విద్యార్థినిలు ఎవరైనా అస్వస్థతతో బాధపడుతూ ఉంటే వారిని తక్షణమే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జామ్ గూడా గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడానికి గల కారణాలను ఆరా తీశారు. విద్యార్థినుల కు శుక్రవారం సాయంత్రం పెట్టిన డిన్నర్ పై కూడా సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే కిచెన్ రూమ్ కూడా పరిశీలించారు. అక్కడ ఉన్న వంట పాత్రలు, కూరగాయలు, గుడ్లు, ఇతరత్రా సరుకులు తదితర పరిశీలించి ఎప్పుడు కొన్నారు ఎక్కడి నుండి తీసుకొచ్చారు వంటి వివరాలను కూడా పాఠశాల నిర్వహకుల నుండి అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో ఉన్న విద్యార్థినిల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను కూడా ఆరా తీశారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ఉపాధ్యాయులకు తెలియపరచాలని నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ విద్యార్థినులను కోరారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకుని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని .. నిర్లక్ష్యంగా ఉండరాదని అన్నారు.

## మండలంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే షాజాహాన్ బాషా



**రామసముద్రం అక్షర విజేత ఆగస్టు 31**

రామసముద్రం మండలం లో ఇంటింటా పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే షాజాహాన్ బాషా అవ్వ తాత లకు పెన్షన్ పంపిణీ చేశారు,టిడిపి,బిజెపి జనసేన సచివాలయ సిబ్బందితో ఉదయం నుండి మండలంలో అవ్వతాతలకు నేరుగా వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగినది. ఎమ్మెల్యే షాజాహాన్ బాషా మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అవ్వ తాతలకు పెన్షన్ ఇవ్వడంజరిగిందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతారన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అని ఆంధ్రప్రదేశ్ ని స్వర్ణసంద్రాప్రదేశ్ చేస్తారన్నారు,ప్రాజెక్టు లుపూర్తి చేసి ఆంధ్రాన్ని సస్యామలం చేస్తారని పరిశ్రమలు తీసుకువచ్చి యువతకి ఉపాధి కల్పిస్తారన్నారు. అరికల,చొక్కాండ్ల పల్లె, కేసీ పల్లె, ఊలపాడు గ్రామాల్లో పెన్షన్ లబ్ధి దారులకు పెన్షన్ అందించారు,. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే షాజాహాన్ బాషా, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయకుమార్ గౌడ్, కొండూరు నారాయణ, పెద్దిరెడ్డి, రెడ్డెప్ప రెడ్డి , అహ్మద్ బాషా,రెడ్డెప్ప రామా%శీ%జులు, భ్రంహానందరెడ్డి, తిప్పన్న ప్రశాంత్ రెడ్డి,శివశంకర, రాజేష్, కోవాకృష్ణకుమార్, టేక్ పల్లె రమణ, రైస్ మిల్ వెంకటరమణరెడ్డ,రెడ్డిశేఖర్, బందెల శివ, డాక్టర్ శివకుమార్ రెడ్డి,కృష్ణ మోహన్, ,అల్తాఫ్ బాషా, జావేద్, నడింపల్లె రమేష్, స్కూల్ చైర్మన్ కృష్ణ ప్ప, బాలాజీ ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంగిస్ ఖాన్ పేట గ్రామ శివాలయంలో దొంగతనం

**అక్షర విజేత చంగిస్ ఖాన్ పేట**

ఎడ్లపాడు మండలంలోని చంగిస్ ఖాన్ పేట గ్రామ శివాలయంలో దొంగతనం జరిగింది. ఎస్సై వి బాలకృష్ణ తెలిపిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి ఒంటిగంట నుండి మూడు గంటల మధ్యలో దుండగులు తాళాలు పగలగొట్టి ఆలయం లోనికి ప్రవేశించి ఒకటిన్నర కేజీ వెండి, రెండు గ్రాముల అమ్మవారి మంగళసూత్రం అపహరించినట్లు తెలిపారు. నిందితుడు ఆలయంలోని సీసీ కెమెరాల కేబుల్ వైర్లు కట్ చేసి డివిఆర్ బాక్స్ ను కూడా దొంగిలించడని తెలిపారు. క్లూస్ టీం ఆలయం వద్దకు వచ్చి ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు అని తెలిపారు



# పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

## - డాక్టర్ సునీల్ రాజ్



అక్షరవిజేత.రామకుప్పం:-మండల పరిధిలోని గిరిజన గురుకుల పాఠశాలకు 50 వేల విలువగల ఆర్ ఓ వాటర్ ప్లాంట్ మరియు వెట్ గ్రైండర్ ను కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా / సునీల్ రాజ్ విరాళంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా డా / సునీల్ రాజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యాబిబృధి కోసం తన సహకారం ఎల్లపుడు ఉంటుందని తెలిపారు .లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ అడ్వైసర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎల్లపుడు సహకారం అందిస్తున్న కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి హెడ్ మాస్టర్ రమేష్ , స్థానిక నాయకులు సీతాపతి , లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ కార్యదర్శి సెంథిల్ కుమార్ , కోశాధికారి చరణ్ , సభ్యులు సెల్వం, డా / కృష్ణ మూర్తి , చంద్రబాబు , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

# గజపతినగరంలో పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు ఏడిద వెంకటేశ్వర నాగ సురేష్



అక్షరవిజేత,పాయకరావుపేట.మండలంలోని రాజవరం పంచాయతీ శివారు గజపతినగరం గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు ఏడిద వెంకటేశ్వర నాగ సురేష్ లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. తెల్లవారుజాము నుంచీ బోరున వర్షం కురుస్తున్నప్పటికీ సచివాలయ సిబ్బందితో కలసి ఈ పెన్షన్ల పంపిణీ పూర్తి చేశారు. ఉదయం ఆరు గంటలకే పెన్షన్ల పంపిణీ ప్రారంభించిన ఏడిద వెంకటేశ్వర నాగ సురేష్ ఎనిమిది గంటలకు గ్రామంలోని లబ్ధిదారులందరికీ పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఫిషరీస్ అసిస్టెంట్ తమలపాకుల సుగంధ సంజీవిని, ఎఎన్ఎమ్ లోకవరపు నాగ సత్యవతి, మహిళా పోలీస్ మహమ్మద్ నూర్ సుల్తానా, ఓసిపల్లి హరికృష్ణ , చోడిపిల్లి లోవరాజు, రాయి అర్జున తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టిన విజయవాడ పోలీసులు





అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో
విజయవాడ నగరం లో గత 24 గంటలుగా ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మొగల్రాజపురం ఏరియాలో కొండచర్యలు విరిగి పడినట్లు సమాచారం అందిన వెంటనే పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వెంటనే స్పందించారు. ఆయన ఆదేశాలు మేరకు ఎన్. డి. ఆర్. ఎఫ్ ,ఎస్. డి. ఆర్. ఎఫ్, పోలీసులు, రెవిన్యూ మరియు మున్సిపల్ సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టి శిథిలాలను తొలగించి, మృతదేహాలను వెలికితీసి, క్షతగాత్రులను అంబులెన్స్ లో హాస్పిటల్ కు తరలించారు.క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందెలా చూడాలని వైద్యులతో మాట్లాడారు. విరిగిపడిన కొండ చర్యలను క్లియర్ చేసి, కొండ చర్యలు పడే ప్రమాదం ఉన్న ఇళ్లను ఖాళీ చేయించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. కొండ చర్యలు పడే ఆస్కారం ఉన్న ప్రదేశాలో పోలీస్ సిబ్బందిని నియమించి ఆ ప్రదేశం లోనికి ఎవ్వరూ రాకుండా చర్యలు చేపట్టారు.అదేవిధంగా ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన కొండ రాళ్లు జారిపడే అవకాశం ఉన్నందున కొండప్రాంత ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ సురక్షిత ప్రాంతాలలో ఉండాలని పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు.

# వరదలో కొట్టుకుపోయిన కారు.. టీచర్ సహా ఇద్దరు విద్యార్థులు మృతి

అక్షర విజేత,గుంటూరు జిల్లా
పెదకాకాని మండలం ఉప్పలపాడులో తీవ్ర విషాదం నెలకొంది. నిన్న రాత్రి నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరద ఉధృతి కారణంగా మురుగు వాగులో ఓ కారు కొట్టుకుపోయింది. ఈ ఘటనలో టీచర్ సహా ఇద్దరు విద్యార్థులు మృతిచెందారు. మృతులను రాఘవేంద్ర, సాత్విక్, మాన్విక్‌గా గుర్తించారు. భారీ వర్షాల కారణంగా పాఠశాలకు సెలవు ఇవ్వడంతో ఇద్దరు పిల్లలను ఇంటికి తీసుకెళుతుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది.బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఏపీలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా విజయవాడలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ జలయమై చెరువులను తలపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించిన ఏపీ సీఎం చంద్రబాబు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. సీఎం ఆదేశాల మేరకు విశాఖ, అనకాపల్లి, ఎన్టీఆర్, గుంటూరు, కోనసీమ, కృష్ణా, కాకినాడ, అల్లూరి మన్యం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు.ఇక భారీ వర్షాల కారణంగా విజయవాడలోని మొగల్రాజపురం సున్నపుబట్టి సెంటర్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో నలుగురు మృతిచెందారు. మృతుల్లో ముగ్గురిని మేఘన (25), లక్ష్మీ (49), అన్నపూర్ణ (55)గా గుర్తించారు. మరో మృతుడిని కోల్‌కతాకు చెందిన కార్మికుడిగా అనుమానిస్తున్నారు.



# ఒకే కాన్పులో ముగ్గురికి జన్మనిచ్చిన మహిళ..

అక్షర విజేత,కోనసిమ
జిల్లాల్లో ఘటనఒకే కాన్పులో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చింది ఓ మాతృమూర్తి. పెళ్లయిన ఐదేళ్ల తర్వాత ముగ్గురు పిల్లలు జన్మించడం విశేషం. ఈ ఘటన ఏపీలోని అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. రాజనగరం మండలం పాత తుంగపాడు గ్రామానికి చెందిన ఆలపాటి సంధ్యా కుమారి, వీరబాబు దంపతులకు పెళ్లి జరిగి ఐదు సంవత్సరాలైంది. పిల్లల కోసం ఎన్నో ఆసుపత్రులు తిరిగి చికిత్స తీసుకున్నారు. అయినా, పిల్లలు కాలేదు. చివరి ప్రయత్నంలో రామచంద్రపురంలోని బ్రాడీపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ క్రమంలోనే సంధ్య గర్భం దాల్చింది. సంధ్య కుమారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేశారు. ఇద్దరు మగ పిల్లలు, ఓ ఆడ పిల్లకు జన్మనిచ్చింది. తల్లితో పాటు ముగ్గురు పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని.. పుట్టిన సమయంలో ఎంతైతో బరువు ఉండాలో.. అంతే బరువుతో ఉన్నారని వైద్యుడు గిరిబాల తెలిపారు.



## కట్‌డ్రాయర్లపై ఊరేగిస్తే తప్ప బుద్ధిరాదు..!

# నటి కాదంబరి ఘటనపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సీరియస్..!

అక్షరవిజేత,తిరుపతి నగరం
బైరాగపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీతో పాటు దేశ రాజకీయ అంశాలపై ఆయన స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సంక్షోభంలో పడిందని.. మరో వైపు ప్రధాని నరేంద్ర మోదీ గ్రాఫ్ రోజురోజుకూ తగ్గుతోందని.. మోదీని మార్చాలని బీజేపీ నేతలే అంటున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ అన్నారు. మోదీ తీరుపై ఆర్ఎస్ఎస్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, 2109లో బీజేపీకి 300కి పైగా సీట్లు వచ్చాయని.. 2024 ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్లు సాధిస్తామని మోదీ ఢంకా భజాయించినా చివరకు 240కే పరిమితం కావాల్సి వచ్చిందన్నారు. బంగ్లాదేశ్ పరిస్థితులు భారత్‌లో సైతం వచ్చే పరిస్థితి ఉందన్నారు.

## చంద్రబాబు మద్దతు ఉపసంహరించుకోవాలి

నియంతలా వ్యవవహరిస్తున్న నరేంద్రమోదీకి చంద్రబాబు మద్దతు ఉపసంహరించుకోవాలని.. చంద్రబాబు భయంతో కాకుండా ఏపీ హక్కులను రాజ్యాంగం బద్ధంగా అడగాలన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో ఏపీలో జరిగిన భూ అక్రమాలపై నిష్పక్షపాతంగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. యాప్ రుణాల పేరుతో వేధించే వారిని కట్టేయాలన్నారు. దేశంలో నిత్యావసర వస్తువులు, పెట్రోలు, డీజిలక్ ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య భారతంలో అతితక్కువ మెజార్టీతో గెలిచిన ప్రధానిగా మోదీ నిలిచారని.. ఏపీ నుంచి చంద్రబాబు, బీహార్ నుంచి నితీశ్ మద్దతు ఇవ్వకపోతే మోదీ ప్రధాని అయ్యేవారు కాదన్నారు. బంగ్లాదేశ్ లో హసీనా నాల్గోసారి ప్రధాని అయ్యారని, అయితే ఆమె నియంతృత్వ పోకడలతో ప్రజలు తిరుగుబాటు చేయడంతో దేశం విడిచి భారత్‌లో తలదాచుకుంటుందన్నారు. పశ్చిమబెంగాల్‌లో మమత బెనర్జీ ఎంతో బలంగా ఉన్నప్పటికీ.. ఇటీవల వైద్య విద్యార్థిని హత్యాచారంతో ఆమె ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇదే ప్రభావం నరేంద్రమోదీపై కూడా పడుతుందని ఆయన అన్నారు. మోదీని దింపాలని ఆయన సొంత పార్టీ నేతలే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం సంక్షోభంలో కూరుకుపోయిందని, మోదీ మెడపై అసంతృతప్తి కత్తి వేలాడుతోందన్నారు. దేశంలో ఏం జరుగుతుందో చెప్పలేని స్థితి ఉందన్నారు. ఇక ఇటీవల కాలంలో మహిళలపై మానభంగాలు పెరిగి పోయాయనిఇందుకు పాలకులే బాధ్యత వహించాలన్నారు.

## గుడ్లవల్లేరు ఘటనపై విచారణ జరిపించాలి..

ముంబయి సినీ నటి కాదంబరి జెత్వానీని వేధించిన పోలీసు అధికారులను, నేతలను విజయవాడలో కట్ డ్రాయర్లతో ఊరిగిస్తే తప్ప వారికి బుద్ధి రాదన్నారు. అలా చేయకపోతే పోలీసు అధికారులు భయపడరన్నారు. ఇక గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నారాయణ డిమాండ్ చేశారు. అమ్మాయిల జీవితాలతో చెలగాటం ఆడటం మంచిది కాదన్నారు. ముంబయి సినీనటి సంఘటనను పక్కదారి పట్టించడానికి కొంతమంది గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల ఘటనను తెరమీదపైకి తీసుకువచ్చారని ఆరోపించారు. ఇటీవల కాలంలో యాప్‌ల పేరుతో పేదలకు రుణాలు ఇస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని.. వేధించే వారిని ఇళ్లకు వస్తే కట్టేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకు సీపీఐ నేతలు అండగా నిలుస్తారన్నారు. యాప్ రుణాల వారు పేదలను వేధిస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ వైఫల్యమన్నారు. యాప్ రుణాల వేధింపుల బారి నుంచి బయట పడటానికి చట్టాలను ప్రజలు చేతుల్లోకి తీసుకోవాలన్నారు.

# వాయుగుండంగా మారిన అల్పపీడనం.




అక్షరవిజేత, బంగాళాఖాతం శుక్రవారం ఏర్పడిన అల్పపీడనం శనివారం నాటికి వాయుగుండంగా బలపడిందని.. ప్రస్తుతం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాతీర ప్రాంతంలో కేంద్రీకృతమైందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. గడిచిన మూడుగంటల్లో వాయువ్య దిశగా గంటకు 10 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని తెలిపింది. కళింగపట్నం దక్షిణ-ఆగ్నేయంగా 80కిలోమీటర్ల దూరంలో, విశాఖపట్నానికి తూర్పున 120 కిలోమీటర్ల దూరంలో ఒడిశా గోపాల్‌పూర్‌కు దక్షిణ నైరుతి దిశలో 180 కిలోమీటర్ల దూరంలో ఉందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణిస్తూ ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల మధ్యనున్న కళింగపట్నానికి దగ్గరగా శనివారం అర్ధరాత్రి సమయంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది.అలాగే, సగటు సముద్రమట్టం వద్ద రుతుపవన ద్రోణి ప్రస్తుతం ఈశాన్యం, వాయువ్య అరేబియా సముద్రం మీదనున్న తుఫాను కేంద్రం నుంచి నలియా, మాలేగావ్, బ్రహ్మపురి, జగదల్పూర్, కళింగపట్నం, పశ్చిమ మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలోనున్న వాయుగుండం కేంద్రం వరకు కొనసాగుతుందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఇదిలా ఉండగా.. వాయుగుండం ప్రభావంతో తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో వైపు రాగల రెండురోజులు సైతం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. తెలంగాణలోని పలు జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది.



అక్షర విజేత
తెలుగు జాతీయ దినపత్రిక
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# హర్యానా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5కు వాయిదా.. అక్టోబర్ 8న కౌంటింగ్

**అక్షర విజేతన్యూఢిల్లీ:**
హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీని ఎన్నికల సంఘం (ఈసీ) వాయిదా వేసింది. ముందుగా ప్రకటించిన అక్టోబర్ 1కి బదులు అక్టోబర్ 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు శనివారం తెలిపింది. అయితే అక్టోబర్ 1న జరగనున్న జమ్మూకశ్మీర్ ఎన్నికల మూడో దశ పోలింగ్ తేదీలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్, హర్యానా ఎన్నికల కౌంటింగ్, ఫలితాల తేదీని అక్టోబర్ 4 నుంచి అక్టోబర్ 8కు మార్పు చేసినట్లు వెల్లడించింది. ఈ మేరకు శనివారం ప్రకటనకాగా, శతాబ్దాల నాటి అసోజ్ అమావాస్య ఉత్సవాల్లో పాల్గొనేందుకు హర్యానాలోని బిష్ణోయ్ కమ్యూనిటీ ప్రజలు రాజస్థాన్‌కు భారీగా తరలివెళ్లడంపై జాతీయ, రాష్ట్రీయ రాజకీయ పార్టీలు, అఖిల భారత బిష్ణోయ్ మహాసభల నుంచి ఫిర్యాదులు అందినట్లు ఈసీ తెలిపింది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోలేకపోవడం, హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాతంపై ప్రభావం చూపవచ్చన్న వాదనలతో హర్యానా ఎన్నికల పోలింగ్ తేదీతోపాటు కౌంటింగ్ తేదీని మార్పు చేసినట్లు పేర్కొంది.




# సెప్టెంబర్‌లో భారీగానే వానలు.. సాధారణం కంటే ఎక్కువగానే వర్షాపాతం

**అక్షర విజేత** ఐఎండీదేశంలో సెప్టెంబర్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాపాతం కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది. దేశంలో దీర్ఘకాల సగటు 167.9 మిల్లీమీటర్లలో 109శాతం వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్ర పేర్కొన్నారు. వాయువ భారత్, పరిసర ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వర్చువల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాల్లో సహా వాయువ్య ప్రాంతంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందదన్నారు.భారతదేశంలోని చాలాప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని.. వాయువ్య భారతంలోని కొన్ని, దక్షిణ ద్వీపకల్పంలోని అనేక ప్రాంతాలు, ఉత్తర బీహార్, ఈశాన్య ఉత్తరప్రదేశ్, అలాగే ఈశాన్య భారతదేశంలో చాలా వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుంది ఐఎండీ చీఫ్ వెల్లడించారు. రుతుపవన ద్రోణి సాధారణ స్థితిలోనే ఉంటుందని.. బంగాళాఖాతంలో పలు అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. పశ్చిమ–వాయువ్య దిశగా రాజస్థాన్ వరకు.. ద్రోణి హిమాలయాల వైపు సైతం వెళ్లవచ్చని తెలిపారు. సెప్టెంబరులో ఈ ప్రాంతాన్ని వెస్ట్రన్ డిస్ట్రబెన్స్ ప్రభావితం చేసే అవకాశం ఉందని మోహపాత్ర తెలిపారు.దేశంలో ఆగస్టులో సాధారణం కంటే 16 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. వాయువ్య భారతదేశంలో 253.9 మిమీ వర్షపాతం నమోదైందని.. 2001 నుంచి ఆగస్టు ఇది రెండో అత్యధిక వర్షాపాతమని ఐఎండీ తెలిపింది. ఐఎండీ డైరెక్టర్ మోహపాత్ర మాట్లాడుతూ ఆగస్టులో దేశంలో 287.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తెలిపారు. జూన్ ఒకటిన రుతుపవనాల సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి భారత్‌లో 749 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. హిమాలయాల దిగువన, ఈశాన్య ప్రాంతాల్లోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షాపాతం రికార్డయ్యింది. అల్పపీడనాలు చాలా వరకు సాధారణ స్థితికి దక్షిణంగా ఏర్పడ్డాయి. రుతుపవన ద్రోణి సాధారణ స్థితికి దక్షిణంగానే ఉందని ఐఎండీ చీఫ్ తెలిపారు. కేరళ, మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోని చాలా రాష్ట్రాలు లోటు వర్షాపాతం నమోదైందని పేర్కొన్నారు. ఆగస్టులో ఆరు అల్పపీడ ద్రోణులు ఏర్పడ్డాయని.. వాటిలో రెండు రుతుపవనాల అల్పపీడనాలుగా మారాయాని మృత్యుంజయ్ మోహపాత్ర వివరించారు.

**ఆగస్టు వర్షపాతం సాధారణం కంటే 16 శాతం ఎక్కువ**



# మణిపూర్‌లో కుకీ-జో కమ్యూనిటీ భారీ ర్యాలీ.. ప్రత్యేక పరిపాలన కోసం డిమాండ్

**అక్షర విజేతమణిపూర్** కుకీ–జో కమ్యూనిటీ సభ్యులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం ఎన్ బీరెన్ సింగ్ మాట్లాడినట్లుగా ఆరోపించిన వివాదస్పద వైరల్ ఆడియో క్లిప్‌లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అలాగే తమకు ప్రత్యేక పరిపాలన కావాలని మరోసారి డిమాండ్ చేశారుమణిపూర్‌లో కుకీ–జో కమ్యూనిటీ భారీ ర్యాలీ.. ప్రత్యేక పరిపాలన కోసం డిమాండ్ఇంఫాల్: మణిపూర్‌కు చెందిన కుకీ–జో కమ్యూనిటీ సభ్యులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం ఎన్ బీరెన్ సింగ్ మాట్లాడినట్లుగా ఆరోపించిన వివాదస్పద వైరల్ ఆడియో క్లిప్‌లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అలాగే తమకు ప్రత్యేక పరిపాలన కావాలని మరోసారి డిమాండ్ చేశారు. కుకీల ఆధిపత్యం ఉన్న చురచంద్‌పూర్, కాంగ్‌పోక్పి జిల్లాల్లో భారీ బహిరంగ ర్యాలీలు నిర్వహించారు. తమపై జరుగుతున్న దాడులు, మారణహోమాన్ని జాతి ప్రక్షాళనగా ఆరోపించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న జాతుల ఘర్షణకు సంబంధించి సీఎం ఎన్ బీరెన్ సింగ్ అభ్యంతరకర వ్యాఖ్యల వైరల్ ఆడియో క్లిప్‌పై నిరసన తెలిపారు. అయితే అది ఫేక్ ఆడియో క్లిప్ అని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొంది.కాగా, జోమీ స్టూడెంట్స్ ఫెడరేషన్, కుకీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్‌తో సహా స్థానిక విద్యార్థి సంఘాలు ఈ భారీ ర్యాలీలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా స్కూల్స్, మార్కెట్లను మూసివేశారు. మరోవైపు మణిపూర్ బీజేపీ అధికార ప్రతినిధి, థాడౌ తెగ నాయకుడు టీ మైఖేల్ లామ్‌జాతంగ్ హౌకిప్ ఇంటిని కొందరు వ్యక్తులు ధ్వంసం చేయడంతోపాటు నిప్పుపెట్టారు. కుకీ ఆధిపత్యం ఉన్న చురచంద్‌పూర్ జిల్లాలో శనివారం ఈ సంఘటన జరిగింది. 2023 మే నుంచి మణిపూర్‌లో మైతీ, కుకీ జాతుల మధ్య హింస ప్రారంభమైన తర్వాత ఆయన ఇంటిపై దాడి జరుగడం ఇది మూడోసారి.




# ఇండిగో విమానంలో సాంకేతిక లోపం.. అత్యవసరంగా ల్యాండింగ్..!

**అక్షర విజేత ఇండిగో**
విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా నుంచి కర్ణాటక రాజధాని బెంగళూరుకు బయలుదేరిన విమానం.. కోల్‌కతా ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దాంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని తిరిగి కోల్‌కతా ఎయిర్‌పోర్టులో సేఫ్ ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనలో ప్రయాణికులకుగానీ, సిబ్బందికిగానీ ఎలాంటి హాని జరగలేదని ఇండిగో ఎయిర్‌లైన్స్ స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది. అయితే ప్రయాణికులు మాత్రం విమానం టేకాఫ్ అయిన కాసేపటికే ఒక ఇంజిన్‌లో మంటలు చెలరేగాయని చెబుతున్నారు. కానీ దీనిపై ఎయిర్‌లైన్స్ నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు.




# ఇండిగో విమానంలో సాంకేతిక లోపం.. అత్యవసరంగా ల్యాండింగ్..!

**అక్షర విజేత ఇండి**గో విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా నుంచి కర్ణాటక రాజధాని బెంగళూరుకు బయలుదేరిన విమానం.. కోల్‌కతా ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. ఇండిగో విమానంలో సాంకేతిక లోపం.. అత్యవసరంగా ల్యాండింగ్..!: ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా నుంచి కర్ణాటక రాజధాని బెంగళూరుకు బయలుదేరిన విమానం.. కోల్‌కతా ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దాంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని తిరిగి కోల్‌కతా ఎయిర్‌పోర్టులో సేఫ్ ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనలో ప్రయాణికులకుగానీ, సిబ్బందికిగానీ ఎలాంటి హాని జరగలేదని ఇండిగో ఎయిర్‌లైన్స్ స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది. అయితే ప్రయాణికులు మాత్రం విమానం టేకాఫ్ అయిన కాసేపటికే ఒక ఇంజిన్‌లో మంటలు చెలరేగాయని చెబుతున్నారు. కానీ దీనిపై ఎయిర్‌లైన్స్ నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు.



# అమెరికా పర్యటనకు రాహుల్ గాంధీ.. కీలక సమావేశాల్లో పాల్గొనున్న కాంగ్రెస్ నేత

**అక్షర విజేత** కాంగ్రెస్ అధినేత అగ్రనేత రాహుల్ గాంధీ సెప్టెంబర్ 8 నుంచి 10 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. వాషింగ్టన్ డీసీ, డల్లాస్‌లలో జరిగే పలు ముఖ్య సమావేశాల్లో ఆయన పాల్గొంటారు. ఇందులో టెక్సాస్ విశ్వవిద్యాలయంలో ఒక కార్యక్రమం జరుగనున్నది. అమెరికా పర్యటనకు రాహుల్ గాంధీ.. కీలక సమావేశాల్లో పాల్గొనున్న కాంగ్రెస్ కాంగ్రెస్ అధినేత అగ్రనేత రాహుల్ గాంధీ సెప్టెంబర్ 8 నుంచి 10 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. వాషింగ్టన్ డీసీ, డల్లాస్‌లలో జరిగే పలు ముఖ్య సమావేశాల్లో ఆయన పాల్గొంటారు. ఇందులో టెక్సాస్ విశ్వవిద్యాలయంలో ఒక కార్యక్రమం జరుగనున్నది. రాహుల్ పర్యటనపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ శామ్ పిట్రోడా తెలిపారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా నియామకమయ్యాక రాహుల్ అమెరికాకు వెళ్లడం ఇదే తొలిసారి. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత అయినప్పటి నుంచి ఆయనతో మాట్లాడాలని ఎన్నారైలు, దౌత్యవేత్తలు, వ్యాపార ప్రముఖులు, అంతర్జాతీయ మీడియా నుంచి చాలా అభ్యర్థనలు వచ్చాయని పిట్రోడా పేర్కొన్నారు. సెప్టెంబర్ 8న డల్లాస్‌లో, సెప్టెంబర్ 9–10 తేదీల్లో వాషింగ్టన్ డీసీలో ఉంటారని తెలిపారు. డల్లాస్‌లో టెక్సాస్ యూనివర్శిటీ విద్యార్థులతో, విద్యా సంఘం ప్రతినిధులతో కలిసి సంభాషించనున్నట్లు తెలిపారు.అలాగే, పలువురు సాంకేతిక నిపుణులను కలువనున్నట్లు తెలిపారు. రెండోరోజు వాషింగ్టన్ డీసీకి వెళ్తారని చెప్పారు. అక్కడ థింక్ ట్యాంక్స్, నేషనల్ ప్రెస్ క్లబ్‌తో పాటు పలువురితో సంభాషించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పర్యటన చాలా విజయవంతమవుతుందని భావిస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారు. ప్రస్తుతం రాయ్ బరేలీ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో ఆయన తల్లి సోనియా ఇదే నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహించిన విషయం తెలిసిందే. గత పార్లమెంట్ ఎన్నికల్లో రాయ్ బరేలీతో పాటు కేరళ వయనాడ్‌లోని లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. ఉప ఎన్నికల్లో ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేయనున్నారు. రాహుల్ గాంధీ తొలిసారిగా 2004లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి గెలిచి లోక్‌సభకు వెళ్లారు.



# మూడు రాష్ట్రాలకు కొత్తగా పిసిసి అధ్యక్షులు

- తెలంగాణకు మహేశ్ కుమార్ గౌడ్
- బెంగాల్‌కు దీపాదాస్ మున్షీ
- కేరళకు కెసి వేణుగోపాల్
- కాంగ్రెస్ వర్గాల సమాచారం



**అక్షర విజేత,న్యూఢిల్లీ,**

కాంగ్రెస్ పార్టీ 3 రాష్ట్రాలకు పీసీసీ అధ్యక్షుల ఎంపికను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. సదరు జాబితా సిద్ధమైందనిఆదివారం ఉదయంలోపు పేర్లను ప్రకటిస్తామని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మూడు రాష్ట్రాలకుగానూ కొత్త పీసీసీలను ఖరారు చేసినట్లు సమాచారం. పశ్చిమ బెంగాల్ పీసీసీ చీఫ్‌గా దీపాదాస్ మున్షీ, కేరళకు కేసీ వేణుగోపాల్, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్

గౌడ్ పేరు ఖరారు అయినట్లు తెలుస్తోంది. కేరళకు సంబంధించి ఏఐసీసీ ప్రధాన



కార్యదర్శిగా ఉన్న కేసీ వేణుగోపాల్ స్థానంలో రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్, తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇంఛార్జిగా దీపాదాస్ మున్షీ స్థానంలో ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ భఘేల్‌ని నియమించనున్నట్లు తెలుస్తోంది.

బొమ్మ మహేష్ గౌడ్ 1966 ఫిబ్రవరి 24న నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలం, రహత్‌నగర్‌లో జన్మించారు. విద్యార్థి దశ నుంచే ఆయన రాజకీయాల్లో క్రియాశీలంగా పని చేసేవారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొన్నాళ్లు ఉన్నారు. 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశారు. తొలిసారిగా 1994లో కాంగ్రెస్ అభ్యర్థిగా డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి.. ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2013 నుంచి 2014 వరకు గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ అయ్యారు. ఆ తర్వాత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహేష్ గౌడ్ పోటీ చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం పీసీసీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2018లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశించారు కానీ ఆ స్థానాన్ని అధిష్ఠానం మైనార్టీలకు కేటాయించడంతో పోటీ నుంచి తప్పుకున్నారు. 2021 జూన్- 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్- 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలో ప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్- 20న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఖఅఅ) ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు.

# మమత వ్యాఖ్యలు సరైనవే

## - సమర్థించిన ఎంపి శతృఘ్నుసిన్హా

**అక్షర విజేత,కోల్‌కతా,:**

బెంగాల్ తగలబడితే దేశ రాజధాని ఢిల్లీతో పాటు, అసోం, ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖాండ్, ఒడిసా కూడా కాలిపోతాయని టీఎంసీ అధ్యక్షురాలు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఆ పార్టీ ఎంపీ శత్రుఘ్నుసిన్హా సమర్థించారు. ఎంతో మెచ్యూరిటీ తో మమత వ్యవహరించారని అన్నారు.పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనను నిరసిస్తూ బీజేపీ పిలుపునిచ్చిన బంద్ హింసాత్మకంగా మారిన నేపథ్యంలో మమతా బెనర్జీ ఇటీవల జరిగిన టీఎంసీ ఛాత్ర పరిషత్ ఆవిర్భావ దినోత్సవంలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీ తమ రాష్ట్రంలో అలజడులు సృష్టించి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని, బెంగాల్ తగలబడితే దేశ రాజధాని ఢిల్లీతో పాటు, అసోం, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, ఝూర్ఖండ్, ఒడిసా కూడా కాలిపోతాయని హెచ్చరించారు. కొందరు వ్యక్తులు బెంగాల్‌ను బంగ్లాదేశ్ అంటున్నారని చెబుతూ, తాను బంగ్లాదేశ్‌ను అభిమానిస్తానని, వాళ్లు మనలాగానే మాట్లాడతారని, మన సంస్కృతిని పంచుకుంటారని చెప్పారు. అయితే బంగ్లాదేశ్, భారత్ వేర్వేరు దేశాలని గుర్తు చేశారు. మోదీ తమ పార్టీని (బీజేపీ) బెంగాల్‌ను తగలబెట్టడానికి ఉసగొల్పుతున్నారని ఆరోపించారు. బెంగాల్ తగలబడితే ఢిల్లీతో సహా పలు రాష్ట్రాలు కూడా కాలిపోతాయన్నారు.కాగా, మమత దీదీ చెప్పిన విషయాలను వింటే, ఎంతో పరిణితితో ఆమె వ్యహరించారని తెలుస్తుందని శత్రుఘ్నుసిన్హా అన్నారు. కోల్‌కతా ఘటనపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోందని, సీబీఐ దర్యాప్తు చేస్తోందని, అలాంటి తరుణంలో ఆ ఘటనపై ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే ఆ ప్రభావం ఒక్క పశ్చిమ బెంగాల్‌కు మాత్రమే పరిమితం కాదనే అర్థంలో మమత మాట్లాడారని చెప్పారు.----

కోల్‌కతాలో ఇండిగో అత్యవసర ల్యాండింగ్కోల్‌కతా,ఆగస్ట్31(ఆర్ఎన్ఎ):బెంగళూరు వెళ్లాల్సిన ఇండిగో విమానం ఇంజిన్ వైఫల్యంతో కోల్‌కతా విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగా కావలసి వచ్చింది. శుక్రవారం రాత్రి 10.36 గంటలకు ఈ విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే ఎడమవైపు ఇంజిన్ వైఫల్యం చెందింది.



దాంతో కోల్‌కతా లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాత్రి 10.53కు అత్యవసరంగా లాండింగ్ కావలసి వచ్చింది. అయితే విమానంలో నిప్పు రవ్వలు రావడం కానీ మరెలాంటి సంఘటన చోటు చేసుకోలేదని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికార ప్రతినిధి శనివారం వెల్లడించారు. అత్యవసర హెచ్చరిక రాత్రి 10.39 కి ప్రకటించి 11.08 కి ఉపసంహరించుకున్నారు.

# నేరుగా రంగంలోకి దిగుతున్న రంగనాథ్

- ఖానామెట్ ఈదులకుంట ఆక్రమణల పరిశీలన
- అప్పా చెరువులో ఆక్రమణల కూల్చివేత

**అక్షర విజేత, హైదరాబాద్,**

శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ సర్వే నెంబరు 7లోని ఈదులకుంటను హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ పరిశీలించారు. 6 ఎకరాల 5గుంటల విస్తీర్ణంలో ఉన్న ఈ కుంట కబ్జాకు గురైనట్టు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. మట్టితో ఆక్రమణదారులు కుంటను పూడుస్తు న్నారని స్థానికులు సమాచారమందించడంతో శనివారం సాయంత్రం ఈదులకుంటను.. కమిషనర్ స్వయంగా పరిశీలించారు. దీనిపై అధికారులతో సంప్రదించి తదుపరి చర్యలు తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు. అప్పా చెరువు ఆక్రమణల కూల్చివేతపై హైడ్రా ప్రకటన విడుదల చేసింది. అప్పా చెరువు శాటిలైట్ మ్యాప్‌ను అధికారులు విడుదల చేశారు. ఎఫ్ టీఎల్ పరిధిలో అక్రమంగా 13 షెడ్లు నిర్మించారని, ఉదయం నుంచి షెడ్ల కూల్చివేత కొనసాగుతోందని తెలిపారు. గగన్ పహాడ్ వద్ద ఉన్న అప్పా చెరువు 35 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదని, అందులో 3 ఎకరాలు ఆక్రమించి షెడ్లు నిర్మించారని పేర్కొన్నారు. ఆక్రమణకు గురైన 3 ఎకరాల భూమి స్వాధీనం చేసుకున్నట్టు హైడ్రా తెలిపింది. ఇదిలావుంటే హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. గగన్‌పహాడ్‌లో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు. అప్పాచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో వీటి నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. ఆక్రమణదారులు ఇక్కడ చెరువు భూములను కబ్జా చేసి షెడ్లు వేశారు. దీంతో హైడ్రా అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య నిర్మాణాలను



కూల్చివేస్తున్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో 18 షెడ్లు అక్రమంగా నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. 2 షెడ్లను ఇప్పటికే కూల్చివేశారు. మిగతా షెడ్ల కూల్చివేత కొనసాగుతోంది. చెరువుకు అడ్డుగా నిర్మించిన ప్రహరీ గోడను తొలగించారు. కార్మికులు నివాసాలను ఖాళీ చేసి వెళ్లాలని అధికారులు ఆదేశించారు. షెడ్ల వల్ల అప్పచెరువు దిగువ భాగం ప్రాంతాలు ముంపునకు గురవుతున్నట్లు గుర్తించారు. నాలుగేళ్ల క్రితం షెడ్లలోకి నీరు రాకుండా చెరువుకు గండి కొట్టారని ఆరోపణలున్నాయి. భాజపాకు చెందిన మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి షెడ్లను కూడా కూల్చివేస్తున్నారు.

# ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

## - బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**అక్షర విజేత,నిజామాబాద్,**

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని, ప్రతీ రైతుకు రుణమాఫీ చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలం లోని కోస్లీ గోదావరి నది వద్ద అల్లీసాగర్ పంపులను స్టార్ట్ చేసి మాట్లాడారు. ఒక సిస్టం ప్రకారం రుణమాఫీ చేస్తారని, కొన్ని సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని వారి కోసం సర్వే చేపట్టామన్నారు. గోదావరిలో నీరు తక్కువగా ఉనందున్న నీటిని పొదుపుగా వాడుకోవాలని, చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామన్నారు. కార్యక్రమం కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తహెర్ బిన్ హందన్, కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు గడుగు గంగాధర్, పార్టీ మండల నాయకులు ఇరిగేషన్ ఆఫీసర్స్ పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉందంటూ సెక్రటరీపై మండిపడ్డారు. మోడల్ స్కూల్ కు వెళ్లేందుకు కెనాల్ పై నిర్మించనున్న బిడ్జికి భూమి పూజ చేశారు.

# సెప్టెంబర్‌లో భారీ వర్షాలకు అవకాశం

## - భారత వాతావరణ విభాగం అంచనా



**అక్షర విజేత,న్యూఢిల్లీ,**

సెప్టెంబర్‌లో దేశలో సాధారణ వర్షపాతం కంటే అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. అలాగే వాయువ్య భారతదేశం, దాని పరిసర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.కొన్ని ప్రాంతాల్లో వరదుల కూడా సంభవించే అవకాశాలుఉన్నట్టు అంచనా వేసింది. దీర్ఘకాల సగటు వర్షపాతం 167మి.మీలో 109 శాతంగా ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు శనివారం నాడు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహపాత్ర వాతావరణ శాఖ అంచనాలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.సెప్టెంబరులో ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిసర ప్రాంతాలు సహా వాయువ్య భారతదేశంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల వరదలు రావొచ్చని , కొండచరియలు, మట్టి దిబ్బలు విరిగి పడే అవకాశం కూడా ఉందని వెల్లడించారు. అందుకే ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సెప్టెంబరులో ప్రతివారానికొకసారి బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణుల ఏర్పడే అవకాశం ఉందని. ఇవి పశ్చిమ వాయువ్య దిశగా రాజస్థాన్ వైపు వెళ్లొచ్చని, అలాగే హిమాలయాల వైపు మారొచ్చు అని , ఈ అల్పపీడన ద్రోణుల వల్ల దేశవ్యాప్తంగా గణనీయమైన మొత్తంలో వర్షాలు కురుస్తాయి వివరించారు.

# గుజరాత్‌లో భారీ వర్షాలు

## - ఉప్పొంగుతున్న నదులు

**అక్షర విజేత,అహ్మదాబాద్,**

గుజరాత్‌లో భారీ వర్షాల కారణంగా నదులు ఉప్పొంగి వరదలు ముంచెత్తుతున్నాయి. తమకు తాత్కాలిక వసతి, ఆహారం అందించడంలో అధికారులు అలసత్వం చూపిస్తున్నారని విపుల్ అనే యువకుడు తీవ్ర నిరాశతో ఫినాయిల్ తాగి నిరసన వ్యక్తం చేశాడు.అధికారులు వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వరదలకు చాలా మంది ఇళ్లలో చిక్కుకు పోయారని, వారిని రక్షించి తాత్కాలిక వసతి కల్పించాలని జిల్లా పంచాయితీ కి అనేక సార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. బాధితులు జిల్లా అభివృద్ధి అధికారి (డిడిఓ )ఖంబీని ఆశ్రయించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.దీంతో ఉన్నత స్థాయి అధికారులు ముంపు ప్రాంతాలను సందర్శించడానికి వచ్చిన సమయంలో విపుల్ అనే యువకుడు డీడీఒ పైన వారికి ఫిర్యాదు చేశాడు. నిరసనను తెలియజేస్తూ తనవెంట తెచ్చిన ఫినాయిల్‌ను తాగాడు. అయితే జామ్‌నగర్ కలెక్టర్ భవిన్ పాండ్యా వరదల పరిస్థితిపై మాట్లాడుతూ ఇప్పటివరకు 20 వేల మందిని రక్షించామని, శిబిరాలకు తరలించి ఆహారం, వైద్య సదుపాయాలు అందిస్తున్నామని వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్‌తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కేంద్రం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

